TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 204 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, జూన్ 25, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-



## హెల్త్ యూనివర్సిటీకి.. ఎన్టీఆర్ పేరు

మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ

డిసెంబర్ 10లోపు పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళిక

ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు..కొత్తగా టైటిల్ డీడ్‌లు

జూలై నుంచి పెంచిన పెన్షన్ అమలు

గంజాయి నిర్మూలనకు హోంమంత్రితో కమిటీ

ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగిన ఎపి కేబినేట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హెల్త్ వర్సిటీకి తిరిగి ఎన్టీర్ పేరును పునరుద్దరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే సిఎంగా చంద్రబాబు సంతకం పెట్టిన పలు అంశాలకు కూడా కేబినేట్ ఆమోదించింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సీఎం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలని నిర్ణయించింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు.

అమరావతి,జూన్24(పీపుల్స్ మోటివేషన్) 2

## వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం



గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ

140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా

రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా

విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు

7

## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

కార్యాక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తహరి

కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం

తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ

తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు

రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన

2

## జగన్ రాచరికపు పోకడలు

సీఎంగా అసాధారణ భద్రత

ప్యాలెస్‌ల వద్ద భారీగా సెక్యూరిటీ

ప్రజల సొమ్ముతో భారీగీ రక్షణ వ్యవస్థ

ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అక్రమాలు

6





## రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో.. సిఎం రేవంత్ భేటీ


రోణ బూముల బదలాయింపులపై చర్చ

ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి

వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి

మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ

7



## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి నియామకం

విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్





7

## వలంటీర్లకు ఇచ్చే పత్రికా అలవెన్స్ రద్దు

అమరావతి,జూన్24(పీపుల్స్ మోటివేషన్):

రాష్ట్రంలో గ్రామ, వార్డు వాలంటీర్లకు దినపత్రిక కొనుగోలు కోసం గతంలో ఇచ్చే అలవెన్సును ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. న్యూస్ పేపర్ అలవెన్సు కోసం ఎలాంటి చెల్లింపులు జరపవద్దని ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వం అడ్డదారుల్లో తమ సొంత పత్రిక సర్క్యులేషన్ పెంచుకొనేలా.. వాలంటీర్లు పత్రిక వేయించుకోవాలంటూ రూ.200 చొప్పున చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సొంత పత్రికకు ప్రభుత్వ నిధులు దోచిపెట్టేందుకు జగన్ ఆ జీవోలు ఇచ్చారంటూ అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పత్రిక కొనుగోలు ఉత్తర్వులను రద్దు చేస్తూ కొత్త ప్రభుత్వం మెమో జారీ చేసింది.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ అగ్రనేతలో చర్చ కోసం ఎదురుచూపు

సిఎం వెంట మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క

మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ మార్పుపై ఊహాగానాలు

7




## మంత్రి దామోదరతో జూడాల చర్చలు

అసంపూర్తిగా ముగింపు...సమ్మె కొనసాగింపు

2

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## మంత్రి దామోదరతో జూడాల చర్చలు

**అసంపూర్తిగా ముగింపు...సమ్మె కొనసాగింపు**

**హైదరాబాద్,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ జూనియర్ డాక్టర్లు జూడాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహంతో జూడాలు చర్చలు జరిపారు. అయితే, ఈ చర్చలు అసంపూర్తిగా ముగిశాయని జూడాలు వెల్లడించారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మరికొన్ని అంశాలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆయా అంశాలపై ప్రతిపాదనలను మంత్రి ఉన్నతాధికారులకు పంపించినట్లు జూడాలు తెలిపారు. వైద్యుల భద్రత గురించి మంత్రి ఆలోచిస్తామన్నారని, స్టైఫండ్‌కు గ్రీన్‌ఛానల్‌పై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు జూడాలు తెలిపారు. సమ్మె కొనసాగింపుపై రాష్ట్రస్థాయి జూడాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, అప్పటి వరకు సమ్మె యథాతథంగా కొనసాగిస్తామని చెప్పారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రతినెలా స్టైపెండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం, వైద్యకళాశాలలో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, వైద్యులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలనే పలు డిమాండ్లతో జూడాలు సమ్మె చేస్తున్నారు.ఈ సమావేశంలో జూడాలు పలు డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మరి కొన్ని అంశాలపై మరోమారు చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయా అంశాలపై ప్రపోజల్స్ ఉన్నతాధికారులకు పంపిచినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి సమ్మె యధాతథంగా కొనసాగిస్తామని జూడాలు తెలిపారు.

## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

**కార్యాక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తహరి**
**కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం**
**తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ**
**తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు**
**రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన**




**న్యూఢిల్లీ,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు. అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రోటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ముర్ము ప్రమాణం చేయించారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నామినేటెడ్ ప్యానల్ స్పీకర్లు ప్రమాణం చేశారు. అయితే విపక్ష ఎంపిలు కొందరు ఇందుకు ముందుకు రాలేదు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయించారు. మంత్రుల్లో తొలుత రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా, గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు వరుసగా ప్రమాణం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించ నున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.

# హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

**మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ**
**డిసెంబర్ 10లోపు పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళిక**
**ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు..కొత్తగా టైటిల్ డీడ్‌లు**
**జూలై నుంచి పెంచిన పెన్షన్ అమలు**
**గంజాయి నిర్మూలనకు హోంమత్రితో కమిటీ**
**ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు**
**వివరాలు వెల్లడించిన మంత్రి పార్ధసారథి**

**అమరావతి,జూన్24(పీపుల్స్ మోటివేషన్) :**

దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగిన ఎపి కేబినేట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హెల్త్ వర్సిటీకి తిరిగి ఎన్టీర్ పేరును పునరుద్దరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే సిఎంగా చంద్రబాబు సంతకం పెట్టిన పలు అంశాలకు కూడా కేబినేట్ ఆమోదించింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సీఎం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలని నిర్ణయించింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జులై ఒకటి నుంచి పక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు. పింఛన్ల పెంపు అంశంపైనా మంత్రివర్గంలో కీలకంగా చర్చించారు. దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4లకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్లను ఇంటి వద్దే అందజేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుంది. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్దిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు. గంజాయి నివారణకు హోంమంత్రి అనిత సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హోం, రెవెన్యూ, హెల్త్, గిరిజన శాఖ మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేయనున్నారు. గంజాయి నియంత్రణపై మంత్రుల కమిటీలో సభ్యుడిగా మంత్రి నారా లోకేశ్ ఉండనున్నారు. 6 శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం, ఆర్థిక అంశాలతో పాటు శాంతిభద్రతల అంశంపైనా శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీ అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. ఇకపోతే కేబినేట్ భేటీ వివరాలను మంత్రి పార్థసారథి వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను దగా చేసిందని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ పేరిట అన్ని స్కూళ్లలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదించిందని వెల్లడించారు. క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. ఎన్నికల ముందు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు తీరని నష్టం చేసింది. టెట్ పరీక్షను ప్రతి ఆర్నెల్లకోసారి నిర్వహించాల్సి ఉండగా.. అలా చేయకపోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు నష్టపోయారు. టెట్‌లో తమ మార్కులు ఇంప్రూవ్ చేసుకొనే అవకాశం కోల్పోయారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సీఎం ఆదేశించారని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం చూస్తే చాలు.. గత ప్రభుత్వ పాలన ఏంటో తెలుస్తుంది. కేంద్రం చెప్పిన దానికి రాష్ట్రం అమలు చేసిన దానికీ అసలు పొంతన లేదు. భాజపా పాలిత రాష్ట్రం ఏ ఒక్కటీ ఈ చట్టాన్ని అమలు చేయలేదు. ఈ చట్టం వల్ల సన్న, చిన్నకారు రైతులు సమస్యలు ఎదుర్కొన్నారు. వివాదాలు వస్తే అప్పిలేట్ అథారిటీ ఎవరో చెప్పలేదు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంలో నేరుగా హైకోర్టుకే జ్యూరిస్‌డిక్షన్ ఇచ్చారు. పేద రైతు ఎవరైనా ఖర్చులు భరించి హైకోర్టుకు వెళ్లగలరా? ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. రైతులందరికీ ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇస్తాం అని అన్నారు. పింఛను పెంచిన మొత్తాన్ని రూ.4 వేలు జులై 1 నుంచి ఇస్తాం. పింఛను పెంపు వల్ల 65 లక్షల మందికి లబ్ధి జరుగుతోంది. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేస్తాం. కొన్ని రకాల వ్యాధి బాధితులకు రూ.10వేలు పింఛను ఇస్తాం. స్కిల్ డెవలప్‌మెంట్‌కు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. వ్యవసాయ రంగంలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ అమలు చేస్తాం. గంజాయి నియంత్రణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయగా.. ఈ కమిటీలో సభ్యులుగా హోం, విద్య, ఎక్సైజ్, గిరిజనశాఖ మంత్రులు ఉంటారు. గంజాయి సమస్యను అరికట్టేందుకు కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో గంజాయి అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నాం. కమిటీ ఇచ్చిన సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పేదవాడికి నాణ్యమైన భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లను మళ్లీ ప్రారంభిస్తున్నాం. మొదట 183 అన్న క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభిస్తాం.. త్వరలో మరో 20 అన్న క్యాంటీన్లను తెరుస్తాం. వైఎస్ఆర్ ఆరోగ్య వర్సిటీ పేరును ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీగా మార్చాం. వర్సిటీ పేరు మార్పు వల్ల వైద్యులు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో వైద్యులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు ఆ పేరును మార్పు చేశాం. రాష్ట్రంలో నైపుణ్య గణన కార్యక్రమానికి, రాష్ట్ర ఏజీగా దమ్మాలపాటి శ్రీనివాస్‌ను నియమిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు.

## అలకబూనిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి


**పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ చేరికపై కినుక**
**కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తాడన్న ప్రచారం**
**తొందరపాటు నిర్ణయిం వద్దని ఆది శ్రీనివాస్ బుజ్జగింపు**
**బిజెపిలో చేరుతాడంటూ ప్రచారం**

**జగిత్యాల,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరిక ఆ పార్టీలో చిచ్చురేపింది. ఎమ్మెల్సీ పదవికి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. ఈ విషయంపై తన అనుచరులు, పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. తనకు తెలియచేయకుండా సంజయ్‌ను పార్టీలో చేర్చుకోవడంపై మండిపడ్డారు. భారాసకు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. తనకు సమాచారం లేకుండా ఆయన్ను పార్టీలో చేర్చుకోవడంపై జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపం చెందారు. ఈ క్రమంలో ఆయన తన అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గంలో 2014 నుంచి మూడు పర్యాయాలు సంజయ్, జీవన్‌రెడ్డి ప్రత్యర్థులుగా కొనసాగుతున్నారు. 2023 ఎన్నికల్లోనూ వీరిద్దరే పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో తనకు తెలియకుండా సంజయ్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆయన్ను బుజ్జగించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు జీవన్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని వారు కోరినట్లు సమాచారం. 40 ఏళ్లు గౌరవప్రదంగా రాజకీయాలు చేశానని.. పార్టీకి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటానని సన్నిహితుల వద్ద జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. పార్టీ అధినాయకత్వంపై అలకబూనినట్లు సమాచారం. ఈ క్రమంలో తన అనుచరుల ఫోన్ ఎత్తకుండా ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే జీవన్ రెడ్డిని కరీంనగర్, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీలు బండి సంజయ్, ఈటల రాజేందర్ కలుస్తారని వార్తలు షికారు చేస్తున్నాయి. జీవన్ రెడ్డిని భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించే అవకాశం ఉందని జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ వార్తలపై జీవన్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించలేదు. సంజయ్ చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నారు. దీంతో సోమవారం ఉదయం నుంచే జీవన్‌రెడ్డి ఇంటికి పార్టీ నాయకులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. అయితే ఈ విషయమై పార్టీ అధిష్ఠానం ఆయనతో మాట్లాడుతున్నట్లు సమాచారం. పార్టీ ఫిరాయింపులపై జీవన్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే తన నియోజకవర్గానికి చెందిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేని కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 65 మంది ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నదని, ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవాల్సిన అవసరం ఉందని తాను భావించడం లేదని తెలిపారు. ఇలాంటి వాటిని తాను వ్యక్తిగతంగా ప్రోత్సహించనని స్పష్టంచేశారు. అయితే ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో జగిత్యాల రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించారు.

## పార్లమెంట్‌కు సైకిల్‌పై చేరుకున్న అప్పలనాయుడు

**విజయనగరం నుంచి తొలిసారిగా ఎంపిగా ఎన్నికల**



**న్యూఢిల్లీ,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

పార్లమెంట్ సమావేశాల తొలి రోజు ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు పార్లమెంట్‌కు సైకిల్‌పై చేరుకున్నారు. లోక్‌సభలో తొలిసారి అప్పలనాయుడు అడుగుపెట్టారు. ఢిల్లీలో తన అతిథి గృహం నుంచి సైకిల్‌పై పార్లమెంట్‌కు చేరుకున్నారు. సైకిల్ గుర్తుపై ఎంపీగా గెలిచిన విజయనగరం ఎంపీ మొదటి రోజు పార్లమెంట్‌లో అడుగు పెడుతున్న వేళ ఇలా సైకిల్‌పై చేరుకున్నారు. కలిశెట్టి అప్పలనాయుడు 15 లక్షల 68 వేల ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినా ఓ సాధారణ వ్యక్తిలా ఇలా సైకిల్‌పై లోక్‌సభకు చేరుకున్నారు. విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు భారీ మెజార్టీతో విజయం సాధించారు. సమీప వైసీపీ అభ్యర్థిపై 2 లక్షల 29 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు.

## ప్రోటెం స్పీకర్ ఎంపికలో.. నిబంధనలు బేఖాతర్

**పార్లమెంట్ ముందు ఇండియాకూటమి సభ్యుల నిరసన**

**న్యూఢిల్లీ,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

పార్లమెంట్ ఆవరణలో ఇండియా కూటమి ఎంపీలు నిరసకు దిగారు . పార్లమెంట్ పాతభవనం నుంచి కొత్త భవనం వరకు ర్యాలీ తీశారు. ప్రొటెం స్పీకర్ ఎంపిక విషయంలో రూల్స్ పాటించలేదంటూ అభ్యంతరం తెలిపారు. రాజ్యాంగం కాపీలను చేతుల పట్టుకుని గాంధీ విగ్రహం దగ్గర కాసేపు నిరసన చేపట్టారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. మోదీ రాజ్యాంగానికి విలువ ఇవ్వడం లేదంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా మోదీ పాలన సాగిస్తున్నారంటూ ÷ర్ అయ్యారు. అనంతరం రాహుల్ సహా కూటమి సభ్యులు లోక్ సభలోకి వెళ్లారు. మోదీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించారని..అందుకే ఇవాళ అన్ని పార్టీల నేతలు ఏకమై నిరసనలు తెలుపుతున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. మోడీ రాజ్యాంగం ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంకెంత కాలం మోదీ పదే పదే ఎమ్జ్గ÷న్సీ గురించి మాట్లాడి పబ్బం గడుపుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే వంద సార్లు ఎమర్జెన్సీ గురించి మాట్లాడారని అన్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

మంగళవారం । జూన్ । 25 । 2024

జనరల్ న్యూస్ 03

# బైరెడ్డి శబరి అను నేను..

## పార్లమెంట్‌లో అడుగు పెట్టిన నంద్యాల తొలి మహిళా ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి

**పార్లమెంట్‌లో ఆ ఈశ్వరుడు సాక్షిగా బైరెడ్డి శబరి తెలుగులో ప్రమాణం**

**72 సంవత్సరాల నంద్యాల లోక్ సభ చరిత్రలో 39 ఏళ్ల వయస్సు లోనే డాక్టర్. బైరెడ్డి శబరి నంద్యాల లోక్ సభకు తొలి మహిళా ఎంపీగా ఎంపికై చరిత్ర సృష్టించారు.**

**1952లో నంద్యాల లోక్ సభ ఏర్పడింది**

**నంద్యాల, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం న్యూ ఢిల్లీలోని కొత్త పార్లమెంట్ భవనంలో 18 వ లోక్ సభకు ఎన్నికైన ఎంపీ లతో ప్రొటెం స్పీకర్ భర్తృ హరి ప్రమాణ స్వీకారం చేయించారు. నంద్యాల లోక్ సభ నుంచి ఎన్నికైన డాక్టర్. బైరెడ్డి శబరి ఆ ఈశ్వరుడు సాక్షిగా తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. దేశ చిత్రపటంలో నంద్యాల లోక్ సభ నియోజకవర్గానికి విశిష్ట స్థానం, ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత రాజ్యాంగంలోనే కీలక పదవులైన రాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవులు చేపట్టి దేశానికి సేవ చేసిన నంద్యాల లోక్ సభ సభ్యులు నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహరావులు. ఐదు సార్లు నంద్యాల లోక్ సభకు ఎంపికై కేంద్రమంత్రిగా, కర్ణాటక, ఒరిస్సా




రాష్ట్రాలకు గవర్నర్ గా, ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి సిల్వర్ జూబ్లీ పార్లమెంటరియన్ గా గుర్తింపు పొందిన పెండెకంటి వెంకటసుబ్బయ్య నంద్యాల ఎంపీ గా దేశానికి సేవలందించారు.

**బైరెడ్డి శబరి సేవా కార్యక్రమాలు, కుటుంబ రాజకీయ నేపథ్యం**

కర్నూలు, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని చెంచు, దళిత కాలనీలలో ఉచిత మెగా వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి, ఉచితంగా మందులు అందిస్తున్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యమం చేస్తూ నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా పనిచేసారు. ఇటీవల బీజేపీ కి రాజీనామా చేసి మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో డాక్టర్. బైరెడ్డి శబరి, ఆమె తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లు తెలుగుదేశం పార్టీలో చేరారు. డాక్టర్. బైరెడ్డి శబరి సేవా కార్యక్రమాలు, ఆమె రాజకీయ కుటుంబ నేపథ్యాన్ని గుర్తించి టీడీపీ అధినేత చంద్రబాబు నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేయగా తన ప్రత్యర్థి చిట్టింగ్ ఎంపీ, వైసీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిపై లక్ష ఓట్లకు పైగా శబరి ఎంపీ గా విజయం సాధించారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించిన టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డాక్టర్. బైరెడ్డి శబరిని టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపిక చేసి నంద్యాల ఎంపీ పదవికి ప్రత్యేక స్థానం లోక్ సభలో ఉందని గుర్తు చేశారు.

ఢిల్లీలోని పార్లమెంట్ భవనం లో జరిగే లోక్ సభ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారానికి నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి వెళ్లి ప్రమాణం చేయడాన్ని శబరి భర్త డాక్టర్. శివచరణ్ రెడ్డి, తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తల్లి బైరెడ్డి భారతమ్మ, చిన్నాన బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, చెల్లెలు బైరెడ్డి శర్వాని లు కనులారా తిలకించి ఆనందపరవశితు లయ్యారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 54 ఫిర్యాదులు





**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్**

**కర్నూలు, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 54 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

1) ఎమ్మిగనూరు కు చెందిన మహేష్ అనే వ్యక్తి ఎయిర్ టెల్, డిటిహెచ్ నెట్‌వర్క్‌ల గురించి నేర్పించి, డీలర్ షిప్ ఇప్పిస్తానని చెప్పి రూ. 10 లక్షలు తీసుకొని తప్పించుకుని తిరుగుతూ మోసం చేస్తున్నాడని ఎమ్మిగనూరు కు చెందిన బి. రమేష్ ఫిర్యాదు చేశారు.

2) నా భర్త, వేరొక మహిళతో వివాహేతర సంబంధం ఏర్పరచుకుని ఆమె కు నా పుట్టింటి నగలు తీసుకువెళ్ళి ఇచ్చి నన్ను, నా కుమార్తె కు అన్యాయం చేస్తున్నాడని, ఇంట్లోకి రానివ్వకుండా విడాకులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని హాలహార్వీ మండలం, గుళ్యం గ్రామానికి చెందిన చాంద్ బీ ఫిర్యాదు చేశారు.

3) కంటి చూపు సరిగా లేదు, కాళ్ళనొప్పులున్న నన్ను నా కోడుకు, కోడలు నన్ను ఇంట్లో ఉండనివ్వకుండా చిత్ర హింసలకు గురి చేస్తున్నారని దేవనకొండకు చెందిన అల్లెమ్మ ఫిర్యాదు చేశారు.

4) మా కుమారుడు శివ శంకర్ రెడ్డి తాగుడు కు అలవాటు పడి దుర్భషలాడుతూ మా అన్న, వదిన, మమ్మల్ని చంపుతామని బెదిరిస్తున్నాడని కోడుమూరు మండలం, ప్యాలకుర్తి కి చెందిన విజయభాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

5) నేను మున్సిపాలిటీలో ఉద్యోగం చేస్తూ రిటైర్ అయ్యాను. పెద్దల నుండి వచ్చిన ఇల్లు నా అనభువంలో ఉన్నది. నా రిటైర్ బెనిఫిట్స్ ను, ఇంటిని స్వాధీనం చేసుకుంటామని 3 నెలల నుండి కొందరు వ్యక్తులు బాండ్ల పై సంతకాలు చేయాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆదోని, ఎమ్ ఐజి కాలనీ కి చెందిన కె. పుష్పా ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపిఎస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో డిఎస్పీ జె. బాబు ప్రసాద్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు,సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను

# మోసం చేసిన సంజయ్

**ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరడంపై మండిపడ్డ కొప్పుల**

**ఎమ్మెల్యే ఇంటిముందు బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన**

**జగిత్యాల,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మోసం చేశారని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. కష్టకాలంలో పార్టీని మోసం చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగని వ్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే సంజయ్ ఇంటిని ముట్టడించాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. దిష్టి బొమ్మలను తగులబెట్టారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యమంలో పాల్గొనకున్నా ఆయనకు కేసీఆర్ పిలిచి మరీ టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కవిత చంటిపిల్లాడిలా అతడిని ఊరూరు తిప్పి ఎమ్మెల్యేగా గెలిపించారు. కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేసి జగిత్యాల ప్రజలను సంజయ్ మోసం చేశాడని మండిపడ్డారు. రూ.40 కోట్లు తీసుకొని కాంగ్రెస్‌లో చేరాడని ఆరోపించారు. అధికారం కోల్పోగానే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి పార్టీని వీడటం దారుణమన్నారు. పోచారానికి కేసీఆర్ ఎంతో విలువ ఇచ్చారని గుర్తు చేశారు. వ్యక్తగత స్వార్థంతోనే పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆపాలన్నారు. ఎమ్మెల్యే సంజయ్ తన పదవికి రాజీనామా చేసి భేషరతుగా ప్రజలకు క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే జగిత్యాలలో తిరుగనివ్వమని హెచ్చరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి అన్ని విధాల లబ్ధిపొంది ఎమ్మెల్యేగా గెలిచాక వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంజయ్ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నిరసనగా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి ఎలాంటి సమాచారం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్పించుకోవడం సరికాదని తెలిపారు. ఇక నుంచి కాంగ్రెస్ పార్టీ సాధారణ కార్యకర్తగానే కొనసాగుతానని ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆగ్రహంగా ఉన్నారు.

## అతి సారా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : సిపిఐ



**నందికొట్కూరు, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు నియోజకవర్గం లో అతి సార వ్యాధులు ప్రబలకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, సిపిఐ జిల్లా నాయకుడు రఘురాంమూర్తి సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అతి సారా వ్యాధులు ప్రబలకుండా మంచినీటి ట్యాంకులు శుభ్రపరచాలని, అదేవిధంగా నీటి ట్యాంకుల పైన మూతలు లేని చోట మూతలు వేయాలని స్పందన కార్యక్రమంలో ఎమ్మార్వో దామోదర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, మౌలాలి, రాజు, వినోద్, దినేష్, పరమేష్ నాయుడు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణదేవరాయ విగ్రహానికి, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం..

**బలిజ, కాపుల ఓట్లు టీడీపీకే వడ్డాయి**

**బలిజ, కాపులు అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేయాలి?**

**ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు**



**ఆళ్లగడ్డ, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

2024 సార్వత్రిక ఎన్నికల్లో బలిజ, కాపుల ఓట్లు టీడీపీకే పడ్డాయని, బలిజ, కాపుల అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేయాలని అహెూబిలం శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, మంగమ్మగారి ప్రసాద్, కొండపేట వీరయ్య,నవ కాంత్,బి. గురప్ప, నీరు కట్టు వెంకటరామయ్య కోరారు. ఈ మేరకు సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దులపావమ్మ కాలేజీ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బలిజ, కాపు వర్గానికి చెందిన పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాపు, బలిజలు ఈ ఎన్నికల్లో కూటమి విజయానికి పెద్దన్న పాత్ర గా ఉండి ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నామన్నారు. బలిజ, కాపు సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అభివృద్ధి కోసమే పార్టీ మారా: ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

జగిత్యాల అభివృద్ధి కోసమే తాను బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. అధికార పార్టీలో ఉంటే అభివృద్ధికి అవకాశాలు ఉంటాయని అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. జగిత్యాల నూకపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులతో టెలికాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల కోసం రూ. 80 కోట్లు కావాలని నిధుల కేటాయింపు కొరకు సీఎంను కలసానని చెప్పారు. అప్పుడే ఆయన తనను పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. మౌలిక వసతులు నియోజకవర్గర అభివృద్ధి అవసరమయ్యే నిధులు విడుదల చేస్తానని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. తన వ్యక్తిగత అవసరాలకే పార్టీ మారారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమ్మొద్దని సూచించారు సంజయ్ కుమార్.


## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం

**ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌లో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,జూన్24(పీపుల్స్ మోటివేషన్): తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు - సమ్మిళిత అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు వ్యాపారాల్లో తోడ్పాటునందిస్తామని తెలిపారు. వాళ్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తోందని శ్రీధర్‌బాబు చెప్పారు. అందులో మహిళా పారిశ్రామికవేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ఏర్పాటు చేస్తామన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# నందికొట్కూరులో ఉచిత మెగావైద్య శిబిరం








**నందికొట్కూరు, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలోని వేలంగని మాత చర్చి దగ్గర కర్నూల్ ఆర్ ఆర్ హాస్పిటల్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా ఈ సి జి ,ఈ ఎన్ జి, ఈజీజీ , షుగర్, బిపి, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఆపరేషన్లు కూడా చేస్తారని ఈ వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ వైద్యుడు డాక్టర్ బాల మద్దయ్య, డాక్టర్ రోహిత్ కుమార్, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ చదరంగంలో వలంటీర్

**ప్యాపిలి, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

గత ప్రభుత్వ హయాంలో ఏకచత్రాధిపత్యం చేసిన వలంటీర్లు ప్రస్తుతం వారి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. లబ్దిదారులకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు ప్రభుత్వ సేవలు అందించే విధంగా గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థ దేశవ్యాప్తంగా అప్పట్లో చర్చనీయాంసమయింది. 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యవస్థను తీసుకువచ్చిన ప్రభుత్వం వారి ద్వారా సంక్షేమ ఫలాలను లబ్దిదారులకు నేరుగా అందించే ఏర్పాట్లు చేసింది. ఇదే సందర్భంలో అన్నింటిలోనూ వలంటీర్లనే ఉంచుతూ ప్రతి ఒక్క అంశంలోనూ వారిని భాగస్వాములను చేస్తూ ప్రభుత్వ యంత్రాంగానికి సమాంతర వ్యవస్థగా వీటిని రూపొందించింది. అయితే తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వీరి భవితవ్యం అంధకారంలోకి నెట్టి వేయబడింది. వలంటీర్ వ్యవస్థను పూర్తిగా వ్యతిరేకించిన ప్రతిపక్షపార్టీలు ఒకానొక సమయంలో అన్ని వైపుల నుండి వచ్చిన వాదనలు చర్చలు నేపథ్యంలో కొనసాగించేందుకు మొగ్గు చూపాయి. కానీ పూర్తిగా వైసిపి ప్రభుత్వానికే సాగిలపడిన వలంటీర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్ళీ వైసిపి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చే విధంగా క్షేత్రస్థాయిలో పావులు కదుపుతూ వచ్చారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో కొన్ని కొన్ని అంశాలలో వీరిని ఎన్నికల సంఘం దూరం పెడుతూ వచ్చింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ చతురతలో భాగంగా



వీరిని పావులుగా వాడుకోవడం మొదలుపెట్టింది. ఎన్నికల అంశంలో భాగంగా చాలా ప్రాంతాలలో వలంటీర్లు తమ విధులకు రాజీనామా చేసి వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారాల్లో సైతం పాల్గొన్నారు. అత్యధిక శాతం వలంటీర్లు వైకాపా తరఫున అభ్యర్థులకు ప్రచారం నిర్వహించడంతో ప్రతిపక్షటీడీపీ సైతం వీటిని ఎదుర్కొనేందుకు వ్యూహాలు పన్నింది. వైసిపి లీడర్లు చెప్పారని అభిప్రాయంతో ఎలాగు ప్రభుత్వం వస్తుందన్న ధీమాతో రాజీనామా చేసిన వలంటీర్లు ప్రస్తుతం ఏం చేయాలో తెలియక అగమ్యగోచరంలో కొట్టు మిట్టాడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సచివాలయ పరిధిలో వేల సంఖ్యలో వలంటీర్లు పనిచేస్తూ ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందించే విధానంలో పాలుపంచుకున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం రాజీనామా చేసి పార్టీకి పనిచేయాలని ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వెంటనే 38నియామకాల చేపడుతామని హామీ ఇచ్చిన నాయకుల ఒత్తిడితో కొందరు రాజీనామా చేసి ఎన్నికల్లో ఆ పార్టీగా అనుకూలంగా పనిచేశారు. ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం చెందిన తర్వాత వారిలో ప్రస్తుతం తీవ్ర నైరాస్యం నెలకొంది. ఇప్పుడు మేల్కొన్న వీరంతా తిరిగి తమ ఉద్యోగ ప్రయత్నాల్లో నిమగ్నమై ఉన్నారు. ప్రస్తుతం విజయం సాధించిన ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతూ ఉద్యోగం కోసం ప్రాధేయపడుతున్నారు. వాలంటీ ర్ వ్యవస్థను రద్దుచేయం.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 10,000 వేతనం ఇస్తామని ఎన్నికల ప్రచారంలో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో కూటమి అధికారంలోకి వచ్చి రావడంతో తిరిగి సానుకూల దృక్పథంతో తమను విధుల్లోకి తీసుకోవాలని వలంటీర్లు ఇప్పుడు ప్రాధేయ పడుతున్నారు. పూర్తిగా వైకాపాకు వీర విధేయులుగా పనిచేసి రాజీనామా చేసి ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపు కోసం సాయి శక్తుల కృషిచేసిన వీరంతా ప్రస్తుతం లబోదిబోమంటు న్నారు. వైకాపాను నమ్మి మోసపోయాం మన్నించండి అంటూ కొన్నిచోట్ల కూ టమితో సన్నిహితంగా ఉండే తమ బంధువుల సహకారంతో తిరిగి విధుల్లో చేరేందుకు ప్రయత్నాలు ప్రారంభిం చారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పైన వీరి భవితవ్యం ఆధారపడి ఉంది.

# అంగన్వాడిలతోనే చిన్నపిల్లల విద్యాభాషం : ఐసిడిఎస్ సిడిపిఓ





అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.



**ప్యాపిలి, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం హుసేనాపురం సెక్టార్ ఏనుగుమర్రి గ్రామం అంగన్వాడి సెంటర్ నందు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించబడినది. అంగన్వాడి సెంటర్ లో పిపి -1, పి పి -2, కోర్సులు పూర్తిచేసిన చిన్నారులకు ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు సర్టిఫికెట్ ఇస్తూ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని జరపడం జరిగింది .ఈ కార్యక్రమానికి సిడిపిఓ శంషాద్ బేగం మేడం అధ్యక్షత వహించారు.చిన్నారులను ఆశీర్వదిస్తూ దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని దీవించారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే విద్యతోనే పిల్లలలో అన్ని రకాల అభివృద్ధిలో సాధ్యమవుతాయని తెలియజేశారు. ప్రతి ఒక్క తల్లి తమ పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపిస్తూ వారి పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుమర్రి పంచాయతీ సెక్రెటరీ పార్వతి , స్కూల్ హెచ్ఎం షేక్షావలి ,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శోభ రాణి , సుగుణ ,శకుంతల ,ఇంకా

## కార్పొరేట్, ప్రవేట్ స్కూళ్లలో, జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించాలి



**ఆలూరు, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కి జిల్లా ఏపీడబ్ల్యూజే నాయకులు తాలూకా అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు కార్యదర్శులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ.. సొసైటీలో పూర్తి స్టేట్ గా పిలువబడే జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్, ప్రవేట్ స్కూళ్లలో 100% ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు స్వరూప్ కుమార్, లీగల్ అడ్వైజర్ రాజేష్, తాలూకా అధ్యక్షులు సురేష్, మండల అధ్యక్షులు బి.గోపాల్, కార్యదర్శి వీరేష్, మరియు జర్నలిస్టులు అంజి, టీవీ5 గోపాల్, గుత్తి నాగరాజు, రాంప్రసాద్, రామ్మోహన్, గోపాల్, ఖాదర్, చిన్న సోమన్న, ఎర్రి స్వామి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు రాయితీ కల్పించాలి





**పత్తికొండ, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 60 శాతం రాయితీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఏపీయూడబ్ల్యూజే) నియోజకవర్గ అధ్యక్షులు యం.సాలు రంగడు అన్నారు. సోమవారం ఏపీయూడబ్ల్యూజే సభ్యులతో కలిసి ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి రమేష్ కు వినతి పత్రాన్ని అందించారు. ఫీజులపై రాయితీ సమాచారాన్ని ప్రైవేటు పాఠశాలలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో పాత్రికేయులు రంగన్న, హనుమంతు, జాఫర్, తాజ్ మహమ్మద్, నాగేశ్వరరావు, మొహమ్మద్ ఆరీఫ్, శ్రీనివాసులు యాదవ్, శివ, గిడ్డయ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా గ్రామీణ రోడ్లు

### వర్షాలతో దెబ్బతిన్న రహదారులు

**కడప,జూన్ 24(పీపుల్స్ మోటివేషన్) :**

గ్రామీణ ప్రాంత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో వేసిన నూతన తారురోడ్లు సైతం గతంలో కురిసిన వర్షం దెబ్బకు రాకపోకలకు మరింత ఇబ్బందికరంగా మారాయి. ప్రధానంగా రాయచోటి మండలంలోని పలుగ్రామాలకు వెళ్లే దారులు అడ్డదిడ్డంగా మారాయి. రాయచోటి ఆర్అండ్బీ, పంచాయతీరాజ్శాఖల పరిధిలోని పలు గ్రామీణ రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి. రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట పరిధిలోని సుండుప్లలె, వీరబల్లి మండలాల్లో కూడా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా అధ్వానస్థితిలో ఉన్నాయి. తారురోడ్డు పూర్తి స్థాయిలో తారు లేచిపోయి కంకరు తేలి రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఆ మార్గంలో ప్రయాణం నరకాన్ని తలపిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు తారురోడ్డు పనుల్లో భాగంగా కల్వర్టుల వద్ద మట్టిని తోలకుండా అలాగే వదిలేయడంతో వర్షాలకు రోడ్డు బురదమయంగా మారింది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ అధికారులతో పాటు సంబంధిత కాంట్రాక్టర్లకు, నాయకులకు చెప్పినా ప్రజల గోడును పట్టించుకున్న పాపనపోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. వరదలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు అటు ఆర్అండ్బీ అధికారులు గానీ, పంచాయతీరాజ్ అధికారులు గానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీరాజ్శాఖ కింద చేపట్టి పూర్తి స్థాయిలో దెబ్బతిన్న రోడ్డు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నివేదికలను ప్రభుత్వానికి పంపామని తెలిపారు. తారురోడ్డు కోతకు గురై దెబ్బతినడంతో వాహనదారులు రాత్రి సమయాల్లో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకుని దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

మంగళవారం । జూన్ । 25 । 2024

జనరల్ న్యూస్

05

## సింగరేణి రక్షణకు కిషన్ రెడ్డి చొరవ చూపాలి

**లేదంటే పరిరక్షణకు ఉద్యమిస్తాం: కోదండరామ్**



**హైదరాబాద్,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

ఇందిరా గాంధీ బొగ్గు తవ్వకాలను జాతీయం చేసిందని టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సింగరేణి ఎంతో సమర్థవంతంగా బొగ్గు తవ్వకాలు చేస్తోందని అన్నారు. వేలం వేయడం కంటే సింగరేణి నుంచి ఆదాయం ఎక్కువగా వస్తుందని చెప్పారు. సింగరేణి ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటిదన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని టీజేఎస్ పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ...సింగరేణి పరిధిలో ప్రజలు ఆర్థికంగా ఎదిగారని, సామాజికమార్పుకు కారణం అయ్యిందని చెప్పారు. ఖచ్చితంగా వేలం వేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సింగరేణికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గనులు సింగరేణికి ఇవ్వకపోతే పదేళ్లలో సంస్థ తీవ్రంగా నష్టపోతుందని చెప్పారు. శ్రావణపల్లి గని తవ్వే ప్రాంతం అటవీ భాగం ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్కడ బొగ్గు తవ్వితే గ్రామాల్లో చిచ్చు పెట్టినట్టేనని చెప్పారు. కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కేంద్రం వినకపోతే సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. గతంలో సింగరేణి పరిరక్షణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ లాగా పోరాటం చేస్తామన్నారు. ప్రైవేటు వారికి గనుల కేటాయింపుతో స్థానికులు ఉపాధి అవకాశాలు కోల్పోతారని కోదండరాం పేర్కొన్నారు.

## కేరళంగా మారనున్న కేరళ

**ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ**

**కేంద్రానికి తీర్మానం పంపిన తరవాత మార్పు**

**తిరువనంతపురం,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

కేరళ రాష్ట్రం పేరు మారుతోంది. కేరళ పేరును కేరళంగా మార్చే సవరణ బిల్లుకు కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇక కేంద్రం ఆమోదించడమే ఆలస్యం.. కేరళ పేరు కేరళంగా మారుతుంది. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళం గా మార్చాలని చిన్నచిన్న సవరణలతో సోమవారం కేరళ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. గతంలో ఈ బిల్లును కేంద్రానికి పంపగా దిద్దుబాట్లను ఎత్తి చూపుతూ తిరిగి పంపించింది. అయితే కేరళ అసెంబ్లీ కొత్త తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో రాష్ట్రాన్ని అధికారికంగా కేరళం గా మార్చడానికి 2023 ఆగస్టు 9న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మాణం చేసింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని తీర్మానంలో కేంద్రాన్ని కోరింది. అదేవిధంగా ఎనిమిదో షెడ్యూల్‌లోని అన్ని భాషల్లో పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేశారు. అయితే వివరణాత్మక ధృవీకరణ తర్వాత అటువంటి సవరణ రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో మాత్రమే అవసరమని కనుగొనబడింది. అందుకే కొత్త తీర్మానం తీసుకువస్తున్నట్లు సీఎం వివరించారు. మలయాళంలో 'కేరళం' అనే పేరు సాధారణంగా వాడుకలో ఉందని సీఎం పినరయి తన తీర్మానంలో సూచించారు. అయితే అధికారిక రికార్డుల్లో రాష్ట్రాన్ని 'కేరళ' అని పిలుస్తున్నారు. ఈ క్రమంలోనే తీర్మానం చేశారు.

## ఐదేళ్లలో వ్యవస్థలు సర్వనాశనం

**కార్పోరేషన్ పెట్టి దొత్తులకు పందేరం**

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్**

**అమరావతి,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

గడిచిన ఐదేళ్లలో వ్యవస్థలను, కార్పొరేషన్లను సర్వనాశనం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. వైసీపీ తొత్తులకు ఉద్యోగాల కోసం ఏకంగా కార్పొరేషన్ పెట్టి దోచిపెట్టారని మండిపడ్డారు. కంటెంట్ కార్పొరేషన్ గా ఉన్నదాన్ని ఏపీ డిజిటల్ కార్పొరేషన్ పేరు మార్చి దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఒక చిన్న కార్పొరేషన్ లో 129 మంది ఉద్యోగులను తీసుకొని లక్షల్లో జీతాలు చెల్లించారని ఆరోపించారు. సగంమంది ఆఫీసుకు రాకుండా జీతాలు చెల్లించారని చెప్పారు. చైర్మన్, వైస్ చైర్మన్ల ఇళ్లలో ట్యూషన్ చెబుతున్న టీచర్లకు కార్పొరేషన్ నుంచి జీతాలు చెల్లించారన్నారు. ప్రకటనల పేరుతో సాక్షి పేపర్‌కు, ఐ ప్యాక్‌కు కోట్లు కట్టబెట్టారని సంచలన ఆరోపణలు చేశారు. ఐడ్రీమ్ యూట్యూబ్ ఛానల్ నిర్వహకుడికి డిజిటల్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి కొన్ని వేల కోట్లు దోచిపెట్టారని ఆరోపణలు చేశారు. దోపిడీపై ప్రశ్నించిన తనకు నోటిసులు ఇచ్చిన చిన్న వాసుదేవరెడ్డి నేడు ఎక్కడికి పారిపోయారని విమర్శలు గుప్పించారు. ఈ అక్రమ దోపిడీపై చంద్రబాబు ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ కోరారు.

## శ్రవణ్ శాస్త్రికి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం







**వేద జ్యోతిషంలో పరిశీలనకు దక్కిన గుర్తింపు**

**నెక్కొండ, జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

వరంగల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, వేద జ్యోతిష పరిశీలకులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ (శ్రవణ్ శాస్త్రి)కి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డులు ప్రధానం చేశారు. ఈనెల 23న న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందిన సంగతి విదితమే. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా న్యూఢిల్లీ లోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్ హెూటల్ రాడిసన్ బ్లూ లో నిర్వహించిన ఈ సదస్సుకు జమ్ములోని వైష్ణో దేవి సంస్థాన్ వ్యవస్థాపకులు పూనమ్ మాతాజీ ముఖ్య అతిథులుగా, ధరం గురు ఇంటర్నేషనల్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ హెచ్ ఎస్ రావత్, హీరో మోటార్స్ గ్రూపు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముంజాల్, మాజీ రక్షణ న్యాయమంత్రిత్వ శాఖాధిపతి వై కే గుప్త తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. వేద జ్యోతిష, వాస్తు, ఆధ్యాత్మిక రంగాలలో పరిశోధనలు చేసి లబ్ద ప్రతిష్టులైన ప్రముఖులను సత్కరించగా అదే వేదికపై వేద జ్యోతిషంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రవణ్ శాస్త్రికి అవకాశం ఇచ్చి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డుతో సత్కరించారు. 2006-08 సంవత్సరంలో హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ జ్యోతిషంలో స్నాతకోత్తర డిగ్రీ అందుకున్న శ్రవణ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే వేద జ్యోతిషంపై అభిరుచితో ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తుస్తున్నారు. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006-08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటినుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తున్నారు. వివాహ సమయం- జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించడం తో పాటు వ్యక్తిగత సమస్యలు -జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై పరిశీలన సాగిస్తున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ సోమవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఢిల్లీ వేద జ్యోతిష సమ్మేళనంలో తనకు లభించిన గుర్తింపు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, తనపై బాధ్యత మరింత పెంచిందని అన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా వేద జ్యోతిష శాస్త్రం సేవలు సామాన్య జనబాహుళ్యంలో మేలుచేకూర్చే విధంగా పనిచేయాలని, ప్రాచీన కాలం నుండి వేద జ్యోతిషం పై పలు పరిశోధనలు సాగుతున్నాయని, 2050 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి దీటుగా వేద జ్యోతిషం తన ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు. ఢిల్లీ వేదికలో పాల్గొనేలా తనకు అవకాశం కల్పించిన ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఫెడరేషన్ డైరెక్టర్లు డాక్టర్ మనీష్ శర్మ, దివ్య పిళ్ళై, అల్కాశర్మలకు , వేద జ్యోతిషములో సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహిస్తున్న గురువులకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్నేషనల్ హాస్టల్ అవార్డు అందుకున్న స్టేట్ కన్స్యూమర్ సర్ కౌన్సిలర్ ప్రధాన కార్యదర్శి పురుగుపల్లి శ్రవణ్ కుమార్ ను కన్స్యూమర్ కన్ఫర్మేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, దక్షిణాది రాష్ట్రాల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ పల్లెపాడు దామోదర్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగిలిచర్ల సుదర్శన్ లు అభినందించారు.

## తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి



**విజయవాడ 6 లేన్ల రహదారిని వెంటనే చేపట్టాలి**

**ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి**

**న్యూఢిల్లీ,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'భారత్ మాల' స్థానంలో కొత్త విధానం రాబోతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేను 6 లైన్ల రహదారిగా మార్చాలని కోరాం. ఉప్పల్-ఘట్‌కేసర్ మధ్య రహదారి 40 శాతమే పూర్తయింది. ఈ విషయం మంత్రి వద్ద ప్రస్తావించగా.. రహదారి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్-ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని గడ్కరీ ఆదేశించారు. మంగళవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపేంద్ర యాదవ్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాని సుస్థిర పాలన అందిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు. 17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ - విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు. 16 రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారని అన్నారు. ఉప్పల్ - ఘాట్ కేసర్ ప్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ - హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు. ఇకపోతే తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు. రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తామని, రేపు కిషన్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. భుపెంద్ర యాదవ్‌తో అటవీ పర్యావరణ అనుమతుల గురించి చర్చిస్తామన్నారు. తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరవుతునట్లు తెలిపారు. తాను అభిపవృద్ధి పనుల కోసం వచ్చానని స్పష్టం చేశారు. నేషనల్ హైవే నిధులు ఎక్కువగా తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు.

## స్వర్ణముఖిలో చెక్‌డ్యామ్‌కు లభించని మోక్షం

**ప్రతిపాదనలకే పరిమితం అయిన నిర్మాణాలు**

**అనంతపురం,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

స్వర్ణముఖి నదిలో నీరు లేకపోతే భూగర్భ జలాలు కూడా ఇంకిపోతున్నాయి. ఇందులో తలపెట్టిన చెక్‌డ్యామ్‌ల వల్ల నీరు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. తక్షణం వీటినిచేపట్టాలని కోరుతు న్నారు. అయితే రెండు చోట్ల తలపెట్టిన చెక్‌డ్యాంల నిర్మాణాలు ప్రతిపాదనలకే పరిమితమాయ్యాయి. అగళి మండలంలో స్వర్ణముఖి నది పరిసర ప్రాంతాలలోని బొమ్మరసనపల్లి, రాగేనింగనహళ్లిలతో పాటు మరో నాలుగు గ్రామాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. వెయ్యి అడుగులు తవ్వించినా చుక్కనీరు దొరకడం కష్టసాధ్యంగా మారింది. ఎటువంటి సాగునీటి వనరులు లేకపోవడంతో ఆ ప్రాంత రైతులు వర్షాధారిత పంటలపైనే ఆధారపడుతున్నారు. దశాబ్దకాలంగా సరైన వర్షాలు కురవకపోవడం, చెరువులు, కుంటలకు నీరు చేరకపోవడం, కురిసిన వర్షపు కూడా వృథా అవుతుండడంతో భూగర్భజలాలు అడుగంటిపోయి ఉన్న బోరుబావులు ఎండిపోతు న్నాయి. కర్ణాటక సరిహద్దులోని అగళి ప్రాంతంలో స్వర్ణముఖి నది ప్రవహిస్తోంది. ప్రవహించిన కొద్ది రోజులు ఆ పరిసర ప్రాంతాలలో భూగర్భజలాలు పెంపొందుతాయి. మళ్లీ భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటిఎద్దడి తీవ్రరూపం దాల్చుతోంది. నది సమీపంలోని గ్రామాలలో కూడా తాగు, సాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. అక్కడక్కడ ఉన్న తోటలు కూడా ఎండిపోతుండడంతో వాటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొంతమంది రైతులు వేసవిలో తోటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి తడులు పెట్టుకున్నారు. స్వర్ణముఖి నదిలో సబ్‌సర్ఫేస్ చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు పరిశీలించారు. ఆ నదిలో రెండు చోట్ల ఈ చెక్‌డ్యాం నిర్మాణాలు చేపడితే ఒక్కొక్క చెక్‌డ్యాం పరిధిలో కిలోమీటరు వరకు భూగర్భజలాలు పెంపొందుకు అవకాశముంటుందని సంబంధిత శాఖ అధికారుల సమాచారం. ఇందుకు సంబంధించి గ్రౌండ్ వాట ర్ లెవల్ డిపార్టుమెంట్ అధికారులు కూడా పరిశీలించి చెక్‌డ్యాంల నిర్మాణానికి క్లియరెన్స్ ఇచ్చారు. దీంతో ఇరిగేషన్‌శాఖ వారు రెండు చోట్ల చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ. 2.30 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ఇప్పటి వరకు నిధులు మంజూ రు కాలేదు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జగన్ రాచరికపు పోకడలు

**సీఎంగా అసాధారణ భద్రత**
**ప్యాలెస్‌ల వద్ద భారీగా సెక్యూరిటీ**
**ప్రజల సొమ్ముతో భారీగీ రక్షణ వ్యవస్థ**
**ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అక్రమాలు**

**అమరావతి,జూన్24(పీపుల్స్ మోటివేషన్) :**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్.. గతంలో అధికారంలో ఉండగా ఆయన తన భద్రత కోసం తీసుకున్న చర్యలపై ప్రస్తుతం సర్వత్ర ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఓ ముఖ్యమంత్రిగా ఆయన అసాధారణ రీతిలో తన భద్రత కోసం చర్యలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రముఖులను మించిన సెక్యూరిటీని సీఎంగా వైయస్ జగన్ తన కోసం ఏర్పాటు చేసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వైయస్ జగన్‌కు కళ్లు చెదిరే ప్యాలెస్‌లున్నాయి. వాటి వద్ద వందలాది మందితో భద్రతా వలయంగా ఏర్పాటు చేసుకున్నారు. అలాగే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ పేరుతో దేశంలో మారే ఇతర ముఖ్యమంత్రికి లేని స్థాయిలో వ్యక్తిగత భద్రతా సిబ్బందిని సైతం ఆయన నియమించుకున్నారు. దేశం, రాష్ట్రంలో ఉన్నప్పుడే కాదు.. విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు సైతం తనకు భద్రత కల్పించేలా సీఎం జగన్ అసాధారణ రీతిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. ప్యాలస్‌ల వద్ద 986 మందితో నిరంతర భద్రత ఏర్పాటు చేసుకున్నారు. ఆ క్రమంలో తాడేపల్లి ప్యాలస్ వద్ద స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ నుంచి 379 మంది, ఇతర విభాగాల నుంచి 439 మందితోపాటు అలైడ్ విధుల కోసం మరో 116 మందితో కలిపి మొత్తంగా 934 మందితో సీఎంగా వైయస్ జగన్.. తన భద్రత కోసం సిబ్బందిని కేటాయించుకున్నారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్ ప్యాలస్ వద్ద 9 మంది, ఇడుపులపాయలోని ప్యాలస్ వద్ద 33 మంది, పులివెందుల్లోని తన నివాసం వద్ద 10 మందితో పోలీసు భద్రతను వైయస్ జగన్ ఏర్పాటు చేసుకున్నారు. ఇక ముఖ్యమంత్రి నివాసం, క్యాంప్ కార్యాలయమున్న తాడేపల్లి ప్యాలస్ పరిసరాల్లో కనీవిని ఎరుగని రీతిలో.. అంటే 48 చెక్ పోస్టులు, అవుట్ పోస్టులు, పోలీస్ పికెట్లు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇక 439 మందితో ప్యాలస్ నలుమూలల అడుగుకో పోలీస్ పోస్ట్, చెక్ పోస్ట్, బూమ్ బారియర్లతో నాటి సీఎం వైయస్ జగన్ తన భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఏకంగా 15 కంపెనీలు, 2 బెటాలియన్లకు సరితూగే సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసుకున్నారు. క్టోపస్ కమాండోస్‌తో తనకు ప్యాలస్‌కు సీఎం వైయస్ జగన్ భద్రత కల్పించుకున్నారు. బూమ్ బారియర్స్, టైర్ కిల్లర్స్, బొల్లార్డ్స్, రెట్రాక్టబుల్ గేట్స్ సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేయించుకున్నారు. సీఎంగా వైయస్ జగన్.. తన భద్రత కోసం 24 గంటలూ అందుబాటులో ఉండేలా తాడేపల్లి ప్యాలెస్ సమీపంలోని నివాసాలపై డ్రోన్లతో పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే నివాస ప్రాంతాల్లో డ్రోన్లు ఎగరవేయకూడదు అనే నిబంధనలు సైతం ఈ సందర్భంగా తుంగలోకి తొక్కారు. 30 అడుగుల ఎత్తున ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్న తాడేపల్లి ప్యాలస్‌కు ఇద్దరు డిఎస్పీలు, ఒక అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులతో నిరంతరం భద్రతా పర్యవేక్షణ నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. తనకి, తన కుటుంబ సభ్యులకు ప్రాక్సిమిటీ సెక్యూరిటీ కోసం ప్రత్యేకంగా 379 మందితో ప్రత్యేక బృందాన్ని సీఎం వైయస్ జగన్ ఏర్పాటు చేసుకున్నారు. ఇక ఎన్నికల్లో అధికారాన్ని కూటమికి కట్టబెట్టారు. దీంతో వైయస్ జగన్ మాజీ ముఖ్యమంత్రి అయినా తర్వాత కూడా.. ఆయన కాన్వాయ్‌లో కానీ, వ్యక్తిగత భద్రతా సిబ్బందిలో కానీ ఈ కూటమి ప్రభుత్వం మార్పు చేయక పోవడం గమనార్హం.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు

**సుప్రీంను ఆశ్రయించే యోచనలో బిఆర్ఎస్**




**హైదరాబాద్,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్) :**

ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఎమ్మెల్యేలు నిబంధనలు విరుద్ధంగా పార్టీ మారడంపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంలో సవాల్ చేయాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ తదితరులు పార్టీని వీడారు. ఈ క్రమంలో వీరిపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గులాబీ పార్టీ చెబుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటోంది. ఈనెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ జరిగింది. ప్రస్తుతం దానం నాగేందర్‌తో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ వెళ్లనుంది.

## రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉన్నాం

**మోడీ దాడిని ఇక అనుమతించబోం**
**ప్రభుత్వాన్ని రక్షించుకునే పనిలో ప్రధాని**

**న్యూఢిల్లీ,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి 15 రోజుల్లోనే పరీక్షల్లో అవకతవకలు, ఉగ్రదాడులు వంటివి చోటుచేసుకున్నాయని.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. కేంద్ర సర్కారు రాజ్యాంగంపై దాడి చేస్తోందని ఆరోపిస్తూ.. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అంతకుముందు పార్లమెంటు ప్రాంగణంలోనూ రాహుల్ ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంపై దాడి ఆమోదయోగ్యం కాదు. రాజ్యాంగాన్ని ఏ శక్తి తాకలేదు. మేం దానిని కాపాడతాం. ఈ విషయంలో మా సందేశం ప్రజల వద్దకూ చేరుతోంది అని మీడియాతో రాహుల్ పేర్కొన్నారు. అనంతరం 'ఎక్స్' వేదికగా ఎన్డీయే సర్కారుపై విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే రైలు ప్రమాదాలు, కశ్మీర్‌లో ఉగ్రదాడులు, నీట్, యూజీసీ నెట్ పరీక్షల వివాదాలు, పాలు, గ్యాస్, టోల్ ధరల పెంపు, కార్చిచ్చులు, నీటి సంక్షోభం, వడదెబ్బ మరణాల వంటివి చోటుచేసుకున్నాయని ట్వీట్ చేశారు. ఇంత జరుగుతున్నా.. ప్రధాన మంత్రి మాత్రం తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. బలమైన ప్రతిపక్షం కేంద్ర సర్కారుపై ఒత్తిడిని కొనసాగిస్తుందని చెప్పారు. ప్రజల తరఫున గొంతుకను వినిపించడంతోపాటు జవాబుదారీతనం లేకుండా ప్రధాని తప్పించుకోవడాన్ని అడ్డుకుంటుందని తెలిపారు. అంతకుముందు.. 18వ లోక్‌సభ తొలి సమావేశాల ప్రారంభం వేళ 'ఇండియా' కూటమి నేతలు రాజ్యాంగ ప్రతిని చేతపట్టి లోక్‌సభ ఛాంబర్‌వైపు ప్రదర్శనగా వెళ్లారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, దీనిని ఇండియా కూటమి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడారు. ఈవిధమైన దాడి తమకెవరికీ అంగీకారం కాదని పేర్కొన్నారు. ప్రతిపక్షాల సందేశం ప్రజలకు చేరుతోందా? అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ తమ సందేశం ప్రజలకు చేరుతోందన్నారు. ఏ శక్తీ రాజ్యాంగాన్ని తాకలేదని, దాన్ని తాము రక్షిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా 18వ లోక్‌సభ మొదటి సమావేశాలు ప్రారంభం సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన తెలిపారు. రాజ్యాంగ ప్రతిని చేతపట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలని నినాదాలు చేశారు. తరువాత ఎక్స్ పోస్ట్‌లో రాహుల్ నరేంద్రమోడీపై విమర్శలు గుప్పిస్తూ తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో మోడీ నిమగ్నమయ్యారన్నారు. బలమైన విపక్షం ఇండియా కూటమి ప్రజల గొంతు బలంగా వినిపిస్తుందని, ప్రధాని మోడీ జవాబుదారీ కాకుండా తప్పించుకోకుండా చూస్తామన్నారు.

## బిసి హాస్టళ్లలో సమస్యల తిష్ట

**కర్నూలు,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

సంక్షేమ హాస్టల్ విద్యార్థులను సమస్యలు వేధిస్తున్నాయి. హాస్టల్ నిర్వహణ అంతా అక్కడి సిబ్బందే చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులకు వడ్డించే మెనూ కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలుచోట్ల తాగునీరు లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. భోజనం సమయంలో గుక్కెడు నీటి కోసం పక్కవారిని ఆశ్రయించి దాహం తీర్చుకుం టున్నారు. విద్యార్థులు ఎక్కువగా ఆరుబయట తిరుగుతున్నా పట్టించుకునే వారు కరువ య్యారు. ఈ సమయంలో జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. హాస్టల్లో దోమల బెడదతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. జర్వాలు వచ్చి బాధపడుతునా సరైన చికిత్స అందడం లేదని ఆరోపిస్తున్నారు. మరుగుదొడ్లు ఉన్నా వాటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు. రాత్రి సమయంలో విద్యార్థులు అరుబయటకు వెళ్లి ప్రమాదంలో తెచ్చుకొనే పరిస్థితి ఉంది. ఇప్పటికై ఉన్నతాధి కారులు స్పందించి సమస్యలను పరిష్కారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీశైలంలో స్వామిని దర్శించుకున్న మంత్రి భట్టి

**ఎడమగట్టు అధికారులతో చర్చకు వచ్చినట్లు వెల్లడి**

**నంద్యాల,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు మంగళవారం దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో పెద్దిరాజు, అర్చకులు స్వాగతం పలికారు. శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం వెంట దర్శనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఇరు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని రుతుపవనాలు మెండుగా రావాలని కరువు, కాటకాలు లేకుండా చూడాలని పంటలు బాగా పండాలని మల్లన్నస్వామిని వేడుకున్నానని తెలిపారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం అధికారులతో విద్యుత్ ఉత్పత్తిపై చర్చించడానికి శ్రీశైలం వచ్చానని చెప్పారు. శ్రీశైలం హైడల్ పవర్ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని, గొప్ప ప్రాజెక్టు కట్టిన ఆనాటి నాయకులు స్మరిస్తూ ధన్యవాదాలు చేశానని అన్నారు. శ్రీశైలం ఎడమగట్టు హైడల్ పవర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి కొరత లేకుండా కావలసిన చర్యలు ఇప్పటికే చేపట్టామన్నారు, భవిష్యత్తులో 2029-30 వరకు విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## వలంటీర్ల వ్యవస్థపై లోతుగా అధ్యయనం

**పెన్షన్ల పంపిణీకి వారిని దూరం పెట్టిన ప్రభుత్వం**

**అమరావతి,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో వాలంటీర్లను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు.. వాలంటీర్ వ్యవస్థ కొనసాగించే అవకాశాలు ఉన్నా.. వారికి విధి విధానాలు ఏంటి అంశంపై ఇంకా క్లారిటీ రాలేదు. సోమవారం జరిగిన తొలి కేబినెట్ భేటీలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లను దూరం ఉంచాలని నిర్ణయించారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ల పంపిణీ చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. ఒకటవ తేదీన సచివాలయ ఉద్యోగులతో పెన్షన్లు డోర్ డెలివరీ చేయనుంది ప్రభుత్వం. వాలంటీర్లను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని కేబినెట్ మీటింగ్ అనంతరం మంత్రి కొలుసు పార్ధసారథి తెలిపారు. ఇక ఏపీ కేబినెట్ భేటీలో పింఛన్ల పెంపునకు ఆమోదం తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పేరిట అందించే సామాజిక పింఛన్ల మొత్తాన్ని నెలకు రూ.3000 నుంచి రూ.4000 పెంచే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పెంచిన పింఛన్ మొత్తాన్ని సచివాలయ సిబ్బంది.. లబ్దిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేయనున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు ఏప్రిల్ నెల నుంచి పెంచిన పింఛన్ కూడా ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూడు నెలలు.. నెలకు వెయ్యి చొప్పున 3 వేలు బకాయిలతో కలిపి మొత్తం రూ.7000లను అందజేయనున్నారు.

## తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యం

**వరంగల్,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని సమస్యలు లేని తెలంగాణగా మార్చడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పలు గ్రామాల్లో ఆయన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రణాళికలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇవి పూర్తి అయితే రైతులు రెండు పంటలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. వాగులను నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించకుండా ఆ వాగుల పరివాహక ప్రాంతాల గ్రామస్తులు, రైతులు నియంత్రించాలని ఎమ్మెల్సీ సూచించారు.

## ఉమ్మడి జిల్లాలో నేతల చేరికలపై సర్వత్రా ఉత్కంఠ

**అనూహ్యంగా పోచారం, సంజయ్‌లో చేరికలు**
**సంజయ్ చేరికను జీర్ణించుకోలేకపోతున్న జీవన్ రెడ్డి**



**నిజామాబాద్,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అనూహ్యంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, తరవాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ రెండు కూడా ఊహించని ఘటనలు కావడంతో ఉమ్మడి నిజామాబాద్‌లో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరికతో నేతల క్యూ మొదలైంది. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే తనకు తెలియకుండానే సంజయ్ కుమార్‌ను పార్టీలో ఎలా చేర్చుకుంటారని సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహంతో ఉన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే జీవన్ రెడ్డి ఇంట్లో ముఖ్య నేతలు సమావేశం అయ్యారు. పార్టీలో సంజయ్ కుమార్ చేరిక అంశం గురించి చర్చించారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని జీవన్ రెడ్డి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీనియర్ అయిన తనకు తెలియకుండా ఎలా పార్టీలో చేర్చుకుంటారని జీవన్ రెడ్డి అంటున్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి సాయంత్రం హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస పెద్దలను కలవాలని నిర్ణయించారు. తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. గత ఎన్నికల్లో జగిత్యాల నుంచి ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయారు. జగిత్యాలలో మరో కాంగ్రెస్ నేతకు అవకాశం లేకుండా డాక్టర్ సంజయ్ వ్యూహాత్మకంగా పార్టీలో చేరారని అంటున్నారు. జీవన్ రెడ్డిఎమ్మెల్యేగా గెలివుంటే మంత్రివర్గంలో తప్పకుండా చోటు లభించేది. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డికి మంచి పేరు ఉంది. వైఎస్ హయాంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా జీవన్ రెడ్డి పనిచేశారు. ఎమ్మెల్యేగా ఓడినా, కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపిగా నిలబెట్టింది. అయినా గెలవలేక పోయారు. దీంతో జగిత్యాలలో కొంత ఆయనకు మైనస్ అయిందని భావిస్తున్నారు. అయితే పోచారం మాత్రం తన తనయుడి రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారారని చర్చించుకుంటున్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । జూన్ । 25 । 2024



# వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

**గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ**

**140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా**

**రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా**

**విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి**

**పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి 50 ఏళ్లు పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

## తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపిలు

**న్యూఢిల్లీ,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

కొందరు మంత్రులు తమ మాతృభాషలో ఎంపిలుగా ప్రమాణం చేశారు. కర్నాకట మాజీ సిఎం, కేంద్రమంత్రి హెచ్‌డి కుమారస్వామి కన్నడంలో ప్రమాణం చేశారు. తరవాత మరో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒరియాలో ప్రమాణం చేశారు. ప్రహ్లాద్ జోషి సంస్కృతంలో ప్రమాణం చేశారు. ఇక కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్రమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన ఇవాళ పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణం చేశారు. శ్రీకాకుళం నుంచి మూడోసారి ఎంపీగా విజయం సాధించిన రామ్మోహన్ ఇప్పుడు తొలిసారి కేంద్రమంత్రి అయ్యారు. గతంలో రామ్మోహన్ నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు కూడా కేంద్రమంత్రిగా దేశానికి సేవలు అందించారు. ఉత్తరాంధ్రకు చెందిన మరో ఎంపీ సైకిల్‌పై పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విజయనగరం నుంచి విజయం సాధించిన కలిశెట్టి అప్పలనాయుడు తనకు సీటు ఇచ్చి పార్లమెంట్‌లో కూర్చోబెట్టిన సైకిల్‌పైనే లోక్‌సభ సమావేశాలకు హజరయ్యారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా ప్రమాణం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణం చేశారు. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమ య్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి. రెండ్రోజుల పాటు ఎంపీలు సభలో ప్రమాణం చేయబోతున్నారు. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతిరాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు. తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి నియామకం**

**విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్**

**హైదరాబాద్,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలిని నియమించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది.చేనేత, హస్తకళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించడంతో పాటు.. హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియాను నియమించారు. ఆయనకు ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శిగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్‌ను నియమించడంతో పాటు టీపీటీఆర్ఐ డీజీగా ఆయనకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఇక పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవసేనను కళాశాల, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పశుసంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్, అటవీ, పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమించారు. ఆయనకు టీపీటీఆర్ఐ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా ఉన్న రిజ్వీని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేశారు. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డిని నియమించారు. దాసరి హరిచందనను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించారు.

## కలెక్టరేట్ భవనం ఎక్కి యువకుడి ఆత్మహత్యాయత్నం

**జనగామ,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

జనగామ పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. పసరమట్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగరావు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. కలెక్టరేట్ భవనం ఎక్కి పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేశాడు. తాను బతికి ఉండగానే చనిపోయానంటూ తన భూమిని అధికారులు ఇతరులకు పట్టా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు సేవించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా నర్సింగరావు పలుమార్లు కలెక్టరేట్ దగ్గర నిరసన తెలిపాడు. తన ఆవేదనను అధికారులు పట్టించుకోకపోవడంతో విసుగెత్తి ఇవాళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. పూర్తి సమాచారం అందవలసి ఉంది

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సిఎం రేవంత్ భేటీ

**రోణ బూముల బదలాయింపులపై చర్చ**

**ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి**

**వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి**

**మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ**

**న్యూఢిల్లీ,జూన్24(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఆ పర్యటనలో భాగంగా ఆయన వివిధ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను సీఎం కలిసి.. వారికి పలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సోమవారం సాయంత్రం కలిశారు. అలాగే మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలసి పలు అంశాలపై వినతిపత్రం అందచేశారు. హైదరాబాద్ నగరంలో తరచూ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి రేవంత్ రెడ్డి రాజ్ నాథ్ సింగ్ వద్ద ప్రస్తావించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అన్ని భూములు రక్షణ శాఖ పరిధిలో ఉండడంతో అక్కడి రోడ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోతోందని చెప్పారు. రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలని వివరించారు. అలాగే, వరంగల్ లో ఒక సైనిక్ స్కూల్ ఏర్పాటు సహా ఇతర అంశాలను కూడా రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం కూడా ఇచ్చారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లై ఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజజప్తి చేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారిం చేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు. వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ తో పాటుగా కొత్తగా ఎన్నికైన లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ అగ్రనేతలో చర్చ కోసం ఎదురుచూపు**

**సిఎం వెంట మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క**

**మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ మార్పుపై ఊహాగానాలు**

**న్యూఢిల్లీ,జూన్ 24 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క ఉన్నారు. వీరితో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ జత కలిశారు. ఆయన సోమవారం ఢిల్లీ వెళ్ళారని సమాచారం. ముఖ్యనేతలంతా ఢిల్లీలో ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని, అలాగే పిసిసి చీఫ్‌ను మారుస్తారని అంటున్నారు. కొందరు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఏమైనా పదవులు కట్టబెడతారా అన్నది కూడా ఆసక్తిగా మారింది. ఆ అంశంపై ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించే అవకాశం ఉంది. మంత్రి పదవి కోసం ఆశవాహులు చాలా మంది ఉన్నారు. ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస రెడ్డికి బెర్త్ ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణ, పార్టీలో చేరికల గురించి హైకమాండ్‌తో సీఎం రేవంత్ కాంగ్రెస్ అగ్రనేతలతోచర్చిస్తారు. ఇటీవలే పోచారం శ్రీనివాస రెడ్డి, తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరారు. 20 మంది వరకు పార్టీలో చేరతారని కాంగ్రెస్ నేత దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతోపాటు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పదవి ఈ నెల 27వ తేదీతో ముగియనుంది. కొత్త పీసీసీ చీఫ్ నియమించాల్సి ఉంది. సీఎం పదవితోపాటు పీసీసీ చీఫ్ పదవి ఒకరికే ఇవ్వరు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్.. పీసీసీ చీఫ్‌గా ఇన్నాళ్లూ కొనసాగారు. మరొకరికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చే ఛాన్స్ ఉంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం కేంద్రమంత్రులను సమయం కోరిందని తెలిసింది. విభజన హామీల అమలు, ఇతర అంశాల గురించి కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

## భోజన కార్మికులకు బకాయిలు

**అనంతపురం,జూన్24(పీపుల్స్ మోటివేషన్):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం తగ్గకుండా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. అయితే పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీ నిర్వాహకులు నాలుగు నెలల నుంచి బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి విద్యార్థులు ఆకలి తీరుస్తున్నామంటూ వాపోతున్నారు. అరకొరగా వచ్చే ఆదాయంతో ఏజెన్సీలు నిర్వహించలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ప్రతి రోజూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న ప్పటికీ బిల్లులు మాత్రం అందడం లేదన్నారు. మండలంలో ఏడు ఉన్నత పాఠశాలలు, ఏడు ప్రాథమికోన్నత పాఠశాలలు, 24 ప్రాథమిక పాఠశాలలు చొప్పున మొత్తం 38 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీ నిర్వాహకులకు బిల్లులు దాదాపు అందాల్సి ఉంది. బిల్లుల కోసం మండల అధికారులు పైస్థాయి అధికారులకు ప్రతిపాదన లు పంపినప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదం టున్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# మరోమారు పోలీస్ ఆఫీసర్‌గా విజయశాంతి

నందమూరి కళ్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్నది. ఈ మూవీలో అలనాటి స్టార్ హీరోయిన్ విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. వైజయంతీ ఐపీఎస్‌గా ఆమె ఇందులో కనిపించనున్నారు. సోమవారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'వైజయంతి ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకీకి ధైర్యం వస్తుంది.. వేసుకుంటే యూనిఫాంకు పౌరుషం వస్తుంది.. తనే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్ రామ్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సయీ మంజ్రేకర్ కథానాయిక.






# వార్-2 మూవీపై భారీ అంచనాలు

టాలీవుడ్, బాలీవుడ్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో గ్లోబల్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వార్ 2 ÷–లకైమాక్స్‌లో తారక్, హృతిక్ రోషన్ మధ్య స్టన్నింగ్ ఫైట్ సీక్వెన్స్ ఉంటుందన్న ÷ట్ మాస్టర్ అనల్ అరసు ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతుండగా.. తాజాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది.వార్ 2 సినిమాకే హైలెట్‌గా నిలిచే ఓ సీన్ ఉందట. ఇంతకీ అదేంటో తెలుసా..? హృతిక్ రోషన్, తారక్ మధ్య వచ్చే హై స్పీడ్ బోట్ ఛేజ్ సీక్వెన్స్. భారత సినీ చరిత్రలో ఇదివరకెన్నడూ చూడని విధంగా.. మరణ మృదంగం వాయిస్తున్నట్టుగా ఒళ్లు గగుర్పొడిచేలా ఈ యాక్షన్ సన్నివేశం ఉండబోతుందని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవలే ఆరు రోజుల పాటు ఈ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్టు సమాచారం. అయాన్ ముఖర్జీ టీం ఇప్పటికే లాంఛ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. వార్ 2 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జఖీఈ ÷ూ జనితిలసబలో ఇప్పటికే వచ్చిన ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాలు బి÷–గగెస్ట్ హిట్‌గా నిలిచాయి. వీటి తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.




# చిరంజీవితో హరీష్ శంకర్ డైరెక్షన్

సిల్వర్ స్క్రీన్‌పై కొన్ని కాంబినేషన్స్ రాబోతున్నాయంటే క్రేజ్ మామూలుగా ఉండదు. అలాంటి కాంబో మెగాస్టార్ చిరంజీవి -హరీష్ శంకర్. చాలా రోజుల క్రితమే ఈ ఇద్దరు ఓ సినిమా చేయబోతున్నారంటూ నెట్టింట వార్త తెరపైకి వచ్చిందని తెలిసిందే. అయితే మళ్లీ ఎలాంటి అప్‌డేట్ బయటకు రాలేదు. తాజాగా చిరు ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్న వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. హరీష్ శంకర్ ఇటీవలే చిరంజీవికి డ్రాఫ్ట్‌ను వివరించగా.. ఓకే చెప్పాడట. అంతేకాదు ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించనుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే విషయాన్ని త్వరలోనే ప్రకటించనున్నారట మేకర్స్. చిరంజీవి ప్రస్తుతం టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విశ్వంభర. మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. సోషియో ఫాంటసీ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వంభర తర్వాత చిరంజీవి ప్రకటించబోయే కొత్త సినిమా ఇదే అవనుందని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు అభిమానులు. మిరపకాయ్, గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్స్‌తో ఇండస్ట్రీని షేక్ చేసిన హరీష్ శంకర్ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు.

# రాజమౌళి,మహేశ్ బాబు కాంబో

**త్వరలోనే పట్టాలకెక్కనున్నట్లు కీరవాణి వెల్లడి**

మహేశ్ బాబు– రాజమౌళి కాంబోలో తెరకెక్కనున్న 'ఎస్ఎస్ఎంబీ 29' చిత్రానికి సంబంధించిన ఏ వార్త బయటకు వచ్చినా విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ సినిమా ఎప్పుడు ప్రారంభం అవుతోందా? అని అటు మహేష్, ఇటు, రాజమౌళి ఫ్యాన్ ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కీరవాణి ఓ అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ఇప్పటి వరకూ ఈ సినిమా సంగీత పనులు మొదలుపెట్టలేదు. ఈ వారమే స్టోరీ లాక్ అయింది. టెస్ట్ షూట్స్ జరుగుతున్నాయి. జులై లేదా ఆగస్టులో మ్యూజిక్ వర్క్ మొదలుపెడతా' అని అన్నారు. ప్రస్తుతం చిరంజీవి హీరోగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రానికి సంగీతం అందిస్తున్న కీరవాణి తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలు చెప్పారు. ఇక మహేశ్, రాజమౌళి కలిసి సినిమా చేస్తున్నారనే విషయం తెలిసిన క్షణం నుంచే అభిమానుల్లో అంచనాలు మొదలయ్యాయి.. ప్రపంచాన్ని చుట్టి వచ్చే సాహసికుడి కథ కావడం, అందులో మహేశ్ మునుపెన్నడూ



చూడని లుక్‌లో కనిపిస్తారనే టాక్ రావడంతో మరింత ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మహేష్‌పై ఎనిమిది రకాల లుక్ టెస్ట్‌లు జరిగాయి. అందులో ఏదో ఒక లుక్



÷నైల్ చేస్తారని టాక్. అలాగే థాయ్‌ల్యాండ్‌లో స్కేటింగ్ తదితర శిక్షలు తీసుకొచ్చారు మహేశ. కె.ఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'థీమ్ ఆఫ్ కల్కి' పేరుతో ఓ వీడియో విడుదల

ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898 ఏడీ' ఈ నెల27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా 'థీమ్ ఆఫ్ కల్కి' పేరుతో ఓ వీడియోను విడుదల చేసింది. నటి శోభనతోపాటు పలువురు నృతకారిణిలు మథురలో నృత్య ప్రదర్శన చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ సరసన దీపికా పదుకోన్ నటించగా అమితాబ్ బచ్చన్, కమల్ హాస న్ దిశాపటానీ కీలక పాత్రలు పోషించారు.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com